**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

**తేది : 27 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కోవిడ్–19 – కరోనా డ్యూటీల్లో వున్న ఉపాధ్యాయులకు ఇతర ఉద్యోగులవలే – ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకెజ్ భీమా వర్తింపు చేయాలని కోరుతూ...**

**ఆర్యా !**

కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు వేలాదిమంది వైద్యులు, వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, పోలీసులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కొందరు ఇతర ఉద్యోగులు ఎంతో శ్రమపడి ఆరోగ్యం సైతం లెక్కచేయకుండా పని చేస్తున్నారు. వీరి శ్రమను, సేవలను ప్రభుత్వం గుర్తించింది. వీరి రక్షణ కోసం కేంద్రం ప్రకటించిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకేజీ భీమా పథకాన్ని వర్తింపచేశారు. నెలజీతం పూర్తిగా చెల్లించేందుకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఇది మంచి విషయం. అయితే వీరితోపాటు ప్రభుత్వ ఆదేశాల మేరకు 5 వేల మంది ఉపాధ్యాయులు కూడా కరోనా డ్యూటీల్లో సేవలందిస్తున్నారు.

పైన పేర్కొన్న ఇతర ఉద్యోగులవలే ఉపాధ్యాయులు కూడా రెడ్‌జోన్ ప్రాంతంలోనూ, క్వారెంటైన్ కేంద్రాల్లోనూ, ఇంటింటి సర్వేలోనూ, చెక్‌పోస్ట్‌లు, రేషన్‌షాప్‌లు, రైతు బజారుల వద్ద ప్రభుత్వం అప్పజెప్పిన విధంగా సేవలందిస్తున్నారు. కొన్ని జిల్లాల్లో రాత్రి డ్యూటీలు కూడా చేస్తున్నారు.

కావున కరోనా డ్యూటీలో ఉన్న ఉపాధ్యాయులకు ఇతర ఉద్యోగులువలే రక్షణ కోసం కేంద్రం ప్రకటించిన ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ ప్యాకెజ్ భీమా వర్తింపజేయాలని, నెల జీతం పూర్తిగా చెల్లించేందుకు తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి